క్లుప్తంగా

రాజునాయక్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం పరిశోధకుడు గుగులోత్ రాజు నాయక్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఇంపాక్ట్ ఆఫ్ కమర్షలైజేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్ తెలంగాణ – ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రాజునాయక్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ తెలిపారు. ఆ వి భాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయకరెడ్డి పర్యవేక్షణలో రాజునాయక్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

రంగారావుకు ఘననివాళి

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు మాదిరాజు రంగారావు ఇటీవల మరణించగా ఆయన మృతికి సంతాప సూచకంగా మంగళవారం తెలుగు విభాగంలో అధ్యాపకులు నివాళులర్పించారు. తెలుగు విభాగంలో మొదటితరం ఆచార్యులు పరిశోధకుడిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన సాహిత్యసేవకు తెలుగు విభాగానికి రంగారావు చేసిన సేవలను అధ్యాపకులు కొనియాడారు. రంగారావు చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. తెలుగు విభాగం ఇన్‌చార్జ్ అధిపతి డాక్టర్ మామిడి లింగయ్య, బీవోఎస్ మంథిని శంకర్, అధ్యాపకులు డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ సదాశివ్ తదితరులు ఉన్నారు.

ఐఎఫ్‌టీయూ జాతీయ నేతకు..

ఖిలా వరంగల్: భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ నేత రా జాసింగ్ మంగళవారం మృతిచెందాడు. ఈ విషయం తెలిసిన మధ్యకోటలో ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎలకంటి రాజేందర్, రాచర్ల బాలరాజు, బండి కోటి, మహేష్, కార్యకర్తలు ఉన్నారు.

ఆర్ట్స్‌కాలేజీ విద్యార్థికి సెంట్రల్ యూనివర్సిటీలో సీటు

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కాలేజీలో బీఏ చదివిన మామిడి మధుకర్‌కు చత్తీస్‌గఢ్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ఎకనామిక్స్‌లో సీటు లభించింది. మంగళవారం మధుకర్‌ను ఆ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి పలువురు అధ్యాపకులు దుశ్శాలువాకప్పి సన్మానించి ఛినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఎకనామిక్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ తిరుణహరి శేషు, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



కేయూ క్యాంపస్ : ఆర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకుడు చింతం ప్రవీణ్ కుమార్ రచించిన ఈ శతాబ్ది తెలుగు సాహిత్య తెరపై వెండి సంతకం 'శేషేంద్ర వాక్యం'పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలం ఎంతగా డిజిటల్‌గా మారినా సాహిత్యానికున్న విలువ రోజురోజుకూ పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అంజన్‌రావు, నాగయ్య, శ్రీధర్ కుమార్ లోత్, సతీష్, గిరిప్రసాద్, జేపీ తదితరులు పాల్గొన్నారు

స్పెల్ బీ పోటీలో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హైస్కూల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు

హన్మకొండ: ఇంటర్ నేషనల్ స్పెల్ బీ పోటీల్లో హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తమ పాఠశాలకు చెందిన రెయాన్ బాబు 6వ ర్యాంకు, రెయాన్స్ 8వ ర్యాంక్ సాధించారని ఆదర్శ హైస్కూల్ డైరెక్టర్లు శ్రీపాల్‌రెడ్డి, శివ నాగేశ్వర్‌రావు, నరసింహారావు తెలిపారు. మంగళవారం స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

జర్నలిస్ట్ దత్తురెడ్డి మృతికి సంతాపం

నయీంనగర్: జర్నలిస్టు దత్తురెడ్డి మృతిపట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయుడబ్ల్యూజే (హెచ్ 143) హనుమకొండ జిల్లా కమిటీలు, టీడబ్ల్యూజేఎఫ్‌లు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించాయి. సంతాపం తెలిపిన వారిలో ఆయా సంఘాల ప్రతినిధులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, అర్షం రాజ్‌కుమార్, గోకారపు శ్యాంకుమార్, మెండు రవీందర్, ఆదర్శ్, సంపెట సుధాకర్, గొట్టె వెంకన్న, సంపెట వెంకటేశ్వర్లు, సాల్మన్, రజాక్, బొక్క దయాసాగర్, టీవీ.రాజు, అంతడుపుల శ్రీనివాస్, దామెర రాజేందర్ తదితరులు ఉన్నారు.

సమస్యల్లో ఇంపీరియల్ కాలనీ

- దెబ్బతిన్న రోడ్లు, అధ్వానంగా డ్రెయినేజీలు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



ఇంపీరియల్ కాలనీ మెయిన్ ఎంట్రెన్స్ బోర్డు వద్ద గుంతలు పడిన రోడ్డు



కాలనీలో రోడ్డుకిరువైపులా డ్రెయినేజీల్లో పెరిగిన చెట్లు

కాజీపేట రూరల్ : కాజీపేట 47వ డివిజన్‌లోని ఇంపీరియల్ కాలనీ ప్రజలు రోడ్లు, డ్రెయినేజీల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాజీపేట డీజిల్‌కాలనీ హైవే మెయిన్‌రోడ్ నుంచి ఇంపీరియల్ కాలనీలోకి ప్రవేశించే ప్రధాన ఎంట్రెన్స్ రోడ్డు మార్గం కాలనీ లోపలి వరకు అక్కడక్కడ దెబ్బతిని అస్తవ్యస్తంగా మారింది. కాలనీబోర్డు ఎంట్రెన్స్ వద్ద రోడ్డు దెబ్బతిని గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఎంట్రెన్స్ రోడ్డు వద్ద గుంతలో మున్సిపల్ సంపునీరు నిలవడం, వర్షం పడినప్పుడు వర్షపునీరు చేరడంతో ఇబ్బంది పడుతున్నారు. ఎంట్రెన్స్ వద్ద నుంచి లోపలి వరకు రోడ్డు మార్గం అక్కడక్కడ దెబ్బతిని గుంతలు పడి కంకర లేచి అధానంగా తయారైంది. కొంత వరకు రోడ్డు లేక మట్టి రోడ్డు ఉంది. వర్షాలు పడినప్పుడు ఈ రోడ్డు అంతా మట్టితో బురదమయంగా మారడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గానికి ఇరువైపుల డ్రెయినేజీలో చెట్లు పెరిగి మురుగునీరు జామ్ కావడం, చెట్లు పెరిగి డ్రెయినేజీలు కన్పించకపోవడంతో బయటికి దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు వాపోతుందన్నారు. ఇప్పటికైనా పాలకులు, బల్దియా అధికారులు పట్టించుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

రోడ్లను మరమ్మతు చేయాలి



కాలనీలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలి. వర్షాలు పడినప్పుడు కాలనీలోని రోడ్ల గుండా వెళ్లాలంటే పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

– నార్లగిరి కుమారస్వామి

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మడికొండ: మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. మంగళవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొదటగా మడికొండలోని ఇందిరమ్మ కాలనీ, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటైతే జీవితం పాడైతుందన్నారు. తహసీల్దార్ బావుసింగ్, సీఐ కిషన్, ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి, రఘుచందర్, అర్జున్, రాజుయాదవ్, రవీందర్, మోహన్, పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు

కేయూ క్యాంపస్ : మత్తుపదార్థాలబారిన యవత పడవద్దని డ్రగ్స్ నిర్మూలనలో యువత ముందుండాలని జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. కేయే సీఐ రవికుమార్, ఎస్సైలు రవీందర్‌లు, శ్రీకాంత్ మంగళవారం పద్మాక్షి మహిళా హాస్టల్ వద్ద విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాను మాధవి



ఖిలావరంగల్ : మాట్లాడుతున్న మాధవి



వరంగల్ అర్బన్: కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఖిలావరంగల్ : జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాను మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ ఉర్సుగుట్ట సీపీఎం జిల్లా కార్యాలయం ఆర్ఎస్ భవనంలో ఎండీ.బషీర్ అహ్మద్ అధ్యక్షతన జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లాభాల కోసం కార్మికులను కట్టుబానిసలుగా తయారు చేసేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని తెలిపారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, సింగారపు బాబు, శ్రీనివాస్, మహబూబ్ పాషా, ప్రకాశ్, సాంబయ్య, శ్రీధర్, వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

డీసీఎల్‌కు సమ్మె నోటీస్

హన్మకొండ చౌరస్తా : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న సీఐటీయు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కార్మికశాఖ కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ వినీత, ఇతర కార్మిక శాఖ అధికారులకు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో పుల్ల అశోక్, ఆలకుంట యాకయ్య, వల్లపు రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఉపేందర్, సాంబయ్య, అశోక్, యాకుబీ, పర్వీన్ ఖాన్, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ అర్బన్ : దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె జూలై 9న చేస్తున్ననట్లు సీఐటీయూ నాయకులు మంగళవారం కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌కు సమ్మె నోటీసు అందచేశారు. సీఐటీయూ నాయకులు మహేష్, ఎండీ.బషీర్ అహ్మద్, అరుణ్ కుమార్, కుమార్ , అర్జున్, రమేష్ తదితరులు ఉన్నారు.

'అమ్మ పేరుతో ఒక మొక్క' నాటండి



మొక్కను అందజేస్తున్న రావు పద్మ

హన్మకొండ కల్చరల్ : అమ్మ పేరుతో ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, తల్లి రుణం తీర్చుకునేందుకు మంచి అవకాశమని బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి అన్నారు. పర్యావరణ రక్షణ కోసం ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలన సందర్భంగా ×అమ్మ పేరుతో ఒక మొక్క । కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీ హనుమకొండ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం వేయిస్తంభాల దేవాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం భక్తులకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోర్చా అధ్యక్షురాలు రత్నాలక్ష్మి, నాయకులు విజయలక్ష్మి, కవిత, పద్మజ, శ్రీదేవి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉష తదితరులు పాల్గొన్నారు.

ఎంవీ యాక్ట్ రద్దు చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రమేశ్, తదితరులు

న్యూశాయంపేట : రవాణా రంగ కార్మికులకు నష్టం చేసే ఎం.వీ.యాక్ట్–2019ను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ట్రాన్స్‌పోర్ట్ సంఘం జిల్లా కన్వీనర్ డి.భానునాయక్ అధ్యక్షతన రవాణా రంగ కార్మికుల సమావేశం హనుమకొండలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఓలా, ఉబేర్ రాపిడో లాంటి బహుళజాతి సంస్థలు రావడంతో ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయన్నారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో శ్రీనివాస్, సంపత్, రవీందర్, సుదన్, కుమార్, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు ప్రతాప్ మృతి



ప్రతాప్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కాజీపేట : 61వ డివిజన్ సిద్ధార్థనగర్ కాలనీలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాజారపు ప్రతాప్ అనారోగ్యంతో మృతి చెందాడు. ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలకు చెందిన ప్రతాప్ మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం కాంగ్రెస్‌లో అతితక్కువ కాలంలో మంచిపేరుతో పాటు పట్టును సాధించారు. దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. 2014, 2019లో కాంగ్రెస్ టికెట్ దక్కపోవడంతో అనుచరవర్గంతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ప్రతాప్‌కు నివాళులర్పించారు. రాజారపు ప్రతాప్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు...

ప్రతాప్ పార్థివదేహానికి ఫాతిమానగర్ కెథ్రడల్ చర్చిలో ఫాదర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మామిడి హరికృష్ణ

హన్మకొండ కల్చరల్ : స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన వేణుగోపాలస్వామి నాట్య కళామండలి వారు హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో రుక్మిణి కల్యాణం పౌరాణిక పద్యనాటకాన్నిప్రదర్శించనున్నారు. మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు హరికృష్ణ సంబంధిత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

'రైతు భరోసా'తో సంబురాలు



కాజీపేట అర్బన్ : సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీక్షిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖిలావరంగల్ : కోటలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సురేఖ, భట్టిల ఫ్లెక్సీకి క్షీరాభికం చేస్తున్న నేతలు



హసన్‌పర్తిలో..

సాక్షి,నెట్‌వర్క్ : వానాకాలం పంట సాగుకై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం మండలంలోని బొల్లికుంట రైతు వేదికలో వ్యవసాయ అధికారి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన రైతుల విజయోత్సవ సభ వైభవంగా నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి బొల్లికుంట, కడిపికొండ రైతు వేదికల్లో కార్యక్రమం జరగగా రైతులు ప్రసంగాన్ని తిలకించారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

పడమరకోట జంక్షన్‌లో స్థానిక కార్పొరేటర్లు వేల్పు గొండ సువర్ణ, బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో, హసన్‌పర్తిలో, కాజీపేటలో మంగళవారం సాయంత్రం రైతులు సంబురాలు జరుపుకున్నారు. పడమర కోటలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నేతలు గోపాల నవీన్‌రాజు, మీసాల ప్రకాశ్, హాజరై కార్పొరేటర్లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, భట్టివిక్రమార్క ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు.

చింతల్ ఆర్ఎస్‌నగర్‌లో తాగునీటి కష్టాలు

- రోడ్డుపై ఖాళీ బిందెలతో మహిళల నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఖిలా వరంగల్ : తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వరంగల్ 36వ డివిజన్ చింతల్ ఆర్ఎస్‌నగర్‌లో స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యను త్వరగా పరిష్కరించి పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికారుల అలసత్వంతో పైపులైన్ల లీకేజీల పేరుతో 8 నెలలుగా తాగునీటి సరఫరాను నిలిపివేయటంతో తాగునీటి కోసం అరిగోస పడుతున్నామని మహిళలు ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. నిరసన కార్యక్రమానికి బీజేపీ నేత అడెపు వెంకటేష్ హాజరై సంఘీభావం తెలిపారు. మహిళలు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి విఘాతం కలిగించిన అమెరికా

- వామపక్ష పార్టీల నేతలు



హన్మకొండ: ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు



వరంగల్ చౌరస్తా : హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో..

హన్మకొండ : ప్రపంచ శాంతికి అమెరికా విఘాతం కలిగించిందని సీపీఐ, సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శులు కర్రె భిక్షపతి, గాదె ప్రభాకర్ రెడ్డి, ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి కొడగాని శివాజీ, ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్.హంసరెడ్డి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అధికార ప్రతినిధి గంగుల దయాకర్ అన్నారు. అమెరికా వైఖరిని ఎండగడుతూ మంగళవారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు నేదునూరి జ్యోతి, ఆదరి శ్రీనివాస్, అశోక్ స్టాలిన్, సదాలక్ష్మి, భిక్షపతి, ఎల్లేష్, రాజు గౌడ్, రవి, ఓదెలు, సదానందం, భిక్షపతి, వెంకటరాజం, సారంగపాణి, రాజేందర్ పాల్గొన్నారు.

వరంగల్ చౌరస్తా : ఇరాన్ అణువు ఆయుధాలు తయారు చేస్తుందని నెపంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దేశంపై వైమానిక దాడులు చేయడాన్ని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ఆ పార్టీల నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సీపీఎం జిల్లా నాయకులు నలిగంటి రత్నమాల మాట్లాడారు. ప్రసాద్, ప్రతాప్, దుర్గయ్య, బాబు, జగదీష్, ఏలేందర్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌పీసీ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, డీఈఓ

విద్యారణ్యపురి : హనుమకొండ జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ఎస్ పీసీ)–2025 పోస్టర్‌ను మంగళవారం కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. వాతావరణ మార్పుల పర్యావసనాల నుంచి రక్షణకు విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జూలై 1నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీలకు నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. దేశవ్యాపితగా హరిత్ –ది వే ఆఫ్ లైఫ్ అనే థీమ్‌పై ఎన్ఎస్‌పీసీ పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి నిర్వహిస్తోంది. జూలై 1 నుంచి ఆగస్టు 21వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. ఫలితాలు ఆగస్టు 30 ప్రకటిస్తారు. కార్యక్రమంలో డీఈఓ వాసంతి, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి పాల్గొన్నారు.

శాకంబరీ ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం



మంత్రి కొండా సురేఖను ఆహ్వానిస్తున్న ఈఓ శేషుభారతి

హన్మకొండ కల్చరల్ : భద్రకాళి దేవాలయంలో గురువారం నుంచి 15 రోజుల పాటు జరిగే శాకంబరీ నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను భద్రకాళి ఆలయం ఈఓ శేషుభారతి ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆమెను కలిసి అమ్మవారి ప్రసాదాలు, ఆహ్వానపత్రిక అందజేశారు. ఈఓ శేషుభారతితో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు సర్సింహమూర్తి, అర్చకులు సత్యం ఉన్నారు.

సన్మానం

కాజీపేట : మండలంలోని సోమిడి రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో మంగళవారం భద్రకాళి దేవస్థానం పాలకమండలి సభ్యుడు పాలడుగుల ఆంజనేయులును గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ వితరణ

ఖిలా వరంగల్ : వరంగల్ శివనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జనగాం పట్టణానికి చెందిన బడుగు ఆంజనేయులు, మణెమ్మ, శ్రీకర్, భావన ఆధ్వర్యంలో హెల్పింగ్ హార్ట్స్ బొగ్గారపు రామకృష్ణ నేతృత్వంలో మంగళవారం పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

కాజీపేట అర్బన్ : పవర్ మెక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సజ్జ కిషోర్ కానుకగా ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణారావు ఆధ్వర్యంలో అయోధ్యపురం పాఠశాలలోని విద్యార్థులకు 50 నోట్ బుక్స్ అందజేశారు.

మొక్కల పంపిణీ

వరంగల్ చౌరస్తా : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ దినోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో మంగళవారం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప ఆధ్వర్యంలో మొక్కలు అందచేశారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, బీజేపీ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య



యాదగిరి (ఫైల్)

హసన్‌పర్తి : అనారోగ్యంతో బాధపడుతూ ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని ఎల్లాపురానికి చెందిన బాషబోయిన యాదగిరి (45) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలో పురుగుల మందు తాగి, కుమారుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

ఖిలా వరంగల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన నిరుపేదలకు మంజూరు పత్రాలు అందజేశారని కాంగ్రెస్ నేతలు, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్, రజిత అన్నారు. మంగళవారం 39వ డివిజన్ ఏకశిలనగర్‌లో బత్తుల భావన, గాండ్ల భిక్షపతిలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలను వారికి అందజేశారు.

యూనివర్సిటీ భూమిని కేటాయించొద్దు

కేయూ క్యాంపస్: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కాకతీయ యూనివర్సిటీలో భూమిని కేటాయిస్తూ పాలకమండలి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిఖెుడల స్థానిక ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కేయూలోని గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించిన ఆ విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను యూనివర్సిటీ బయట నిర్మించాలని డిమాండ్ చేశారు.

డ్యాన్స్ మాస్టర్లను ఆదుకోవాలి

నయీంనగర్ : ప్రభుత్వం ఇచ్చే పథకాలను డ్యాన్స్ మాస్టర్లకు వర్తింపజేసి ఆదుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా డ్యాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్ కోరారు. ప్రతి డ్యాన్స్ మాస్టర్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

ముగిసిన ఎల్లమ్మ తల్లి తిరుగు వారోత్సవాలు

కాజీపేట : కాజీపేట 62వ డివిజన్ సోమిడి శివారులోని శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం తిరుగు వారోత్సవ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గౌడ సంఘం మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాలతో ఊరేగింపుగా వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

పరామర్శ

మడికొండ: గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మూల లక్ష్మి, నిగ్గుల లచ్చమ్మల కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట బిల్ల రవీందర్, కుర్ల మోహన్, శ్రీనివాస్, రాజుయాదవ్, నవీన్‌యాదవ్, నాగరాజు, శంకర్, బైరి లింగమూర్తి ఉన్నారు.